గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి అనీస్

రిట్ పిటిషన్ సంఖ్య.62/2015

ఉత్తర్వు:- (గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, బ్రాడీ పేట సర్కిల్, గుంటూరు టి.ఐఎన్. నెం.28650 289168/2009-10 మరియు 2010-11లో 03-12-2014న వెలువరించిన ఉత్తర్వులు కాలపరిమితి ముగిసిందంటూ దాని చెల్లుబడిని సవాలు చేస్తూ ఈ రిట్ పిటిషన్ దాఖలైంది.

2. డిపార్ట్మెంట్ కు చెల్లించాల్సిన రూ.75,07,122/- ( డెభై ఐదు వేల ఏడు వేల నూట ఇరవై రెండు రూపాయలు) పన్ను (ట్యాక్స్) పిటిషనరు తక్కువగా సూచించడం గమనించిన రెండో ప్రతివాది ఆ మొత్తాన్ని తను వెలువరించినపై ఉత్తర్వులు అందిన నాటి నుంచి ముప్పై రోజుల్లోగా చెల్లించిచాల్సిందిగా ఆదేశించాడు.

3. పిటిషనర్ గుట్కా, సిగిరెట్లు, బీడీలు వగైరా పొగాకు ఉత్పత్తుల వ్యాపారంలో భాగస్వామ్యంగా పని చేస్తున్నాడు మరియు ఏ.పి. వ్యాట్ యాక్ట్, 2005 (సంక్షిప్తంగా "ది యాక్ట్") (ఏ.పి. విలువ ఆధారిత పన్ను చట్టం, 2005) ప్రకారం రెండో ప్రతివాది జాబితాలో గుర్తింపు పొందిన వ్యాపారి.యాక్టులోని సెక్షన్ 21(4) నిబంధన ప్రకారం సవాలు చేసిన ఉత్తర్వులు, అందుకు ప్రతిగా జారీ చేసిన డిమాండ్ నోటీసుకు కాలపరిమితి ముగిసిందని పిటిషనరు వాదన.

4. కాకపోతే, కమర్షియల్ ట్యాక్సెస్ తరపున విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ పన్ను ఎగవేత కేసుకు సంబంధించి వ్యాపారికి పరిమిత గడువు ఆరు సంవత్సరాలు మరియు పిటిషనర్ పైన మోపబడిన అభియోగాలు యాక్ట్ లోని సెక్షన్ 21(5) పరిధిలోకి వస్తాయి తప్ప సెక్షన్ 21(4) కింద కాదు.

5. పరిమితి దశలు శాశన విషయాల మిశ్రమమని తరచూ నిర్ధారించబడింది. కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేయడానికి అప్పిలెంట్ డిప్యూటీ కమిషనర్, ఇంకా తదుపరి అప్పీలు ట్యాక్స్ ,అప్పిలెంట్ ట్రిబ్యూనల్ లో సవాలు చేసే ప్రత్యామ్నాయ వెసులుబాటు పిటిషనరుకు ఉన్నాయనడంలో ఎలాంటి వివాదం లేదు. సమర్ధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల లభ్యత దృష్ట్యా రెండో ప్రతివాది 03-12-2014న జారీ చేసిన ఉత్తర్వులను ప్రత్యక్షంగా సవాలు చేస్తూ దాఖలు చేసిన ఈ రిట్ పిటిషన్ ను స్వీకరించడానికి ప్రత్యేకత ఏమీ మాకు కనిపించడం లేదు. అందువలన, పిటిషనరుకు ప్రతికూలంగా పేర్కొన్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని ఒక వేళ పిటిషనరు అప్పీలు అధికారిని సంప్రదించినట్లయితే సదరు అధికారి పిటిషనర్ లేవదీసిన వాదనలన్నింటినీ పరిశీలించాల్సిందిగా ఆదేశించాలని ఈ కోర్టు అభిప్రాయపడుతోంది.

6. పైన ఉదహరించిన కారణాల దృష్ట్యా, ఈ రిట్ పిటిషన్ ను స్వీకరించే దశలోనే కొట్టివేస్తున్నాము. అప్పిలెంట్ డిప్యూటీ కమిషనర్ ముందు అప్పీలు దాఖలు చేసుకునే స్వేచ్ఛ పిటిషనరుకు ఉంది. పిటిషనర్ గనక అప్పీలు దాఖలు చేసుకున్న పక్షంలో, సంబంధిత అధికారి దాని యోగ్యత ననుసరించి, ఇందులోని ఉత్తర్వుల ప్రభావానికి లోనుకాకుండా, పరిశీలించాల్సిందిగా ఆదేశించడమైనది. ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లైతే అవి కూడా ముగించబడెను. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి, ఆర్.సుభాష్ రెడ్డి

_ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి, శ్రీమతి అనీస్

తేదీ.27.01.2015.